## ఘనంగా ముగిసిన స్వచ్ఛతా వారోత్సవాలు

విజయవాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త: సమాజంలో ప్రతిపౌరుడు తమ పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా నిర్వహించుకోవాలని కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అక్కౌంట్స్ (సిసిఎ) ఎపి కంట్రోలర్ కె.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు.. టెలికం శాఖ, సిసిఎ ఎపి కార్యాలయంలో






స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అధికారులు, టెలికం సిబ్బంది

స్వచ్ఛతా 2.0 వారోత్సవాలను అక్టోబర్ 24 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించారు.. జాయింట్‌కంట్రోలర్ ఎం సంధ్యాసమీరా నేతృత్వంలో ఎంజి రోడ్‌లోని మైక్రోవేవ్ టవర్ భవనం, పెన్షన్ విభాగాల ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను టెలికం సిబ్బందితో నిర్వహించారు..స్వచ్ఛ భారత్ 2.0 కార్యక్రమం , ఆరోగ్యభారత్‌కు ఇతోధికంగా దోహదం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్లు న్ రాధగోపాల్, సురేష్ కుమార్, భిక్షమయ్య, సంతోష్‌కుమార్, భవానీ తదితరుల పాల్గొనాన్రు.

## రహదార్లను అందంగా తీర్చిదిద్దండి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త**

రోడ్లను అందంగా తీర్చిదిద్దమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ,ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో నేడు జరుగనున్న రాష్ట్ర ప్రభుత్వం




సిబ్బందికి సూచనలిస్తున్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అందించనున్న అత్యున్నతమైన వైఎస ఆర్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్,వైఎస్ఆర్ ఎచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సిఎం జగన్మోహనరెడ్డి రానున్న సందర్భంగా వారధి నుండి ఏ కనెఉ్వన్షన్ సెంటర్ వరకు రోడ్ల పురోగతిని ఆయన సోమవారం పరిశీలించి అధికారులకు ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెంజి సర్కిల్ వద్ద ప్రధాన,అంతర్గత రోడ్లలో పారిశుధ్ధ్య నిర్వహణ విధానాన్ని,సైడ్ డ్రైయిన్స్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. అనంతరం ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్(ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్,ఎఇ ఎఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్ ఇతర అధికారులు,శానిటరీ సెక్రటరీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**సిపి క్రాంతి రాణా టాటా**

**విజయవాడ క్రైం, అక్టోబరు 31, ప్రభాతవార్త**

దేశ సమైక్యతను,సమగ్రతను చాటిచెప్పి స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కుమనిషి,దేశ ఐక్యతా



వాది,దేశ తొలి ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయి పటేల్ అని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొనా న్రరు. ఆయన జన్మదినాన్ని పురస్కరిం చుకొని సోమవారం సిపి క్రాంతి రాణా టాటా జాతీయ సమైక్యతా దినోత్స వం సందర్భంగా తన కార్యాం యలో వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయిపటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా దేశ సమైక్యతను గుర్తు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా దేవదేవునికి చెరుకురసంతో అభిషేకం

**తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసిన 'పండు'**

**విజయవాడ(కృష్ణలంక), అక్టోబరు 31, ప్రభాతవార్త**

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కృష్ణలంక,శంకరమఠంలో వేకువఝాము నుండే మఠం ఆస్థాన పూజారి కప్పగంతుల లక్ష్మీపతి శర్మ (పండు) అధ్వర్యంలో దేవదేవునికి చెరుకురసంతో పాటు పలు పళ్ల రసాలతో,పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. తొలుత మహాన్యాసపూర్వక రుద్రాభిషేకంతో మొదలైన పూజలు విశేష అభిషేకాలతో ముగిసాయి. అనంతరం పండు తన చేతుల మీదుగా అసంఖ్యాకంగా హాజరైన భక్త జనసందోహానికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం కూడ భక్తులు కార్తీక దీపారాధన గావించి,తీర్థ ప్రసాదాలను పండు నుండి స్వీకరించారు. కార్యక్రమంలో ప్రసాద్ శర్మ,గణపతి శర్మ తదితరులతో పాటు అసంఖ్యాకంగా భక్తజనం పాల్గొన్నారు.



## 'దూరవిద్య' సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు31, ప్రభాతవార్త: నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం నిర్వహించే సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆదేశాల మేరకు దూరవిద్యా కేంద్రం డిప్యూటీ రిజిస్ట్రార్ (ఎగ్జామ్స్) ఎన్.యోబు విడుదల చేశారు. కాలెండర్ ఇయర్-2021, 2022 మొదటి, రెండవ సెమిస్టర్ డిగ్రీ, పీజీ రెగ్యూలర్, సప్లమెంటరీ, అకడమిక్ ఇయర్-2021 డిగ్రీ, పీజీ రెగ్యులర్ పరీక్షలు నవంబరు 29వ తేదీ నుంచి జరుగనున్నాయని పేర్కొన్నారు. పరీక్షల ఫీజులు చెల్లించాల్సిన విద్యార్థులు 11వ తేదీలోగా చెల్లించాలని, రూ.100 అపరాదంతో 14వ తేదీ వరకు, రూ.500లతో 19వ తేదీవరకు చెల్లించేందుకు అవకాశం ఉందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

# పటేల్ ఆశయాలు యువతకు ఆదర్శనీయం

**గుంటూరు,అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ తొలి హోంశాఖామంత్రి, భారత ఉప ప్రధానిగా బాధ్యతలునిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, దేశంలోని సంస్థానాలను విలీనంచేసిన గొప్ప దార్శనీకుడని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సర్దార్

**- గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**





సోమవారం ఉదయం సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమం ర్యాలీని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి .రాజకుమారి తదితరులు

వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమం ర్యాలీని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి టి.రాజకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా కలెక్టరేట్ నుంచి బిఆర్ స్టేడియం వరకు జరిగింది.. ఈసందర భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు.. 2014 వ సంవత్సరం నుంచి కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ పుట్టిన రోజు అయిన అక్టోబర్ 31న తేదీని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని సంస్థానాలను విలీనం చేసిన ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని నేడు విద్యార్థులు, అధికారులు, ప్రజలతో కలిసి ర్యాలీని నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. ర్యాలీలోడిఆర్వో కె.చంద్రశేఖరరావు, స్టెఫ్ సిఇఒ వెంకట నారాయణ, ఎస్‌వైకె కోఆర్డినేటర్ కిరణ్మయి దేవిరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ మహేష్‌బాబు, ఎన్‌సిసి విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## 'స్పందన' వినతులను సత్వర పరిష్కారం

**-అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**గుంటూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్ హాలులోజరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే










స్పందన కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,జెసి జి.రాజకుమారి ,సహాయ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్లు, లలిత, భాస్కరనాయుడు పాల్గొన్నారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన 189 మంది అర్జీదారులు స్పందనలో పలుసమస్యల పరిష్కారంకోరుతూ వినతులను అందించారు.ఈసందర్భంగా కలెక్టర్ అధికారుల నుద్దేశించి మాట్లాడారు.. సమస్యల ఫిర్యాదలును స్వీకరించిన అధి కారులు, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు..సమస్యలను పరిపూర్ణంగా పరిష్కరించిన తర్వాత వాటిని రీఓపెన్ అవ్వకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు.. సమస్య పరిష్కరించిన పిదప ఫిర్యాదుదారుని నుంచి తప్పక సంతకం పొంది ఫొటోను తప్పక అప్‌లోడ్ చేయలన్నారు.. అలాగే పరిష్కరించిన అర్జీలు నాణ్యతగా ఉండాలన్నారు.అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్‌మెంట్‌వారికి అందించి ఫొటో తీసి వాటిని తప్పక అప్‌లోడ చేయాలన్నారు.. నూటికి నూరుశాతం అర్జీదారులనికి అందించిన ఎండార్స్‌మెంట్‌తోఫొటోదిగి వాటిని అప్‌లోడ్ చేయాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల్లో 97 తిరిగి ఓపెన్ అయా య్యని , అందులోఎక్కువగా జిల్లా పంచాయతీ కార్యాలయమునకు సంబంధించినవి ఉన్నాయని అన్నారు. వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం విధించి గడువు నేటితో ముగుస్తున్నందున మంగళవారం నుంచి ప్లాస్టిక్‌ఫ్లెక్సీలుఎక్కడా లేకుండా చూడాలన్నారు.. కోర్టు కేసులకు సంబంధించి గడువులోగా కౌంటర్లు తయారుచేసి గౌరవ కోర్టుకు సమర్పించాలని, ఎట్టిపరిస్థితుల్లో కూడ కేసు కంటెంప్ట్ కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, జిల్లా పౌరసంబంధాల అధికారిణి పద్మశ్రీ, డిపిఒ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతకు విద్యార్థులు కృషిచేయాలి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు31, ప్రభాతవార్త: నేటితరం విద్యార్థులు దేశ ఐక్యమత య్ం, సమగ్రత, భద్రతను కాపాడేందుకు కృషిచేయాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం భారతదేశ తొలి ఉపప్రధాని సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గాంధీ విగ్రహం నుంచి నాగార్జునుడి విగ్రహం వరకు నిర్వహించిన సమైక్యతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ ప్రమీళారాణి, సిద్దయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.రవిశేఖర్, ప్రోగ్రాం అధికారులు రవిశంకర్ రెడ్డి, రవికుమార్, నిరుపమ, సూర్యనారాయణ, ప్రసన్నకుమార్, యుగంధర్, ఇంజనీర్ కుమార్‌రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బిల్డర్ రాజు హత్య కేసులో నిందితుల అరెస్ట్

**దొంగిలించిన బంగారం,హత్యాయుధాలు స్వాధీనం**

**విజయవాడ క్రైం, అక్టోబరు 31, ప్రభాతవార్త**

సంవత్సరం క్రితం నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతినగర్,దేవినేని గాంధీపురంలో హత్యకు గురైన పీతల అప్పలరాజు అలియాస్ బిల్డర్ రాజు హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు వెస్ట్ జోన్ ఇంఛార్జి డిసిపి కొల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం అ ఒంటబకె 31న రాజు తన ఇంటిలో గాయాలతో మృతి చెంది ఉన్నాడని సమాచారం మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా చుట్ట పక్కల వారిని విచారించి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,అనుమానితులపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితుడైన విజయవాడ,శాంతినగర్‌కు చెందిన కొటారి సాయికుమార్,వెంగళ భవాని శంకర్,కొటారి సుధా రేవతి,వెంగళ శివ పార్వతి,తుమ్మల చూడామణిలను



అదుపులోకి తీసుకుని, వారి నుండి హత్యకుపయోగించిన ఆయుధాలతో పాటు చోరీ చేసిన సుమారు 30 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం పీతల అప్పలరాజు విశాఖపట్నం నుండి పనుల నిమిత్తం విజయవాడ దేవీనగర్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తుండేవాడు. అతని వద్ద తాపీ మేస్త్రిగా పనిచేస్తున్న కొటారి సాయికుమార్‌తో రాజుకు పరిచయం ఏర్పడింది. సాయికుమార్ అద్దెకుంటున్న ఇంటిపైకి రాజు అనంతరం అద్దెకు దిగాడు.సాయికుమార్ భార్య రేవతి రాజు బట్టలుతకడం,అతనికి భోజనం పెట్టడం చేస్తుండేది. ఈ క్రమంలో రాజు ఆమెను తన కోరిక తీర్చమని వేధిస్తుండటంతో తాళలేక ఆమె తన భర్త సాయికుమార్‌కు ఆ విషయాన్ని చెప్పింది.దీంతో సాయికుమార్ తన బంధువులైన మిగిలిన వారితో కలిసి రాజు హత్యకు పథకం రచించాడు. ఆ పథకం ప్రకారం రాజుకు రేవతి భోజనంలో ఎలుకల మందు పెట్టింది. అది తిన్న రాజు అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు. అది గమనించిన సాయికుమార్,భవానీశంకర్లు ఇంటిలోకి ప్రవేశించి ఇనుపరాడ్లతో తలపై బలంగా కొట్టారు. దాంతో రాజు మెలుకువ వచ్చి ప్రతిఘటించడానికి ప్రయత్నించగా,రేవతి రాజు కాళ్ళు పట్టుకొని అతను కదలకుండా చేసి వారికి సహకరించింది. మృతిచెందాడని తెలిసిన తర్వాత ఎవరో చోరీ చేయడానికి వచ్చి రాజును హతమార్చినట్లుగా నమ్మించడానికి యత్నించారు. కాని పోలీసులు నిందితులపై నిఘా పెట్టడంతో వారి బండారం బయటపడింది.

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

గుంటూరు క్రైం, అక్టోబరు 31, ప్రభాతవార్తః సమాజంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని ఏసీబీ ఏఎస్పీ జె.వెంకటరావు స్పష్టం చేశారు. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, అవినీతి నిరోధక శాఖ సూచన మేరకు గుంటూరు నగరంలోని ఏసీబీ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ఎవేర్‌నెస్ వీక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుంచి వారం పాటు అంటే నవంబరు 6వ తేదీ వరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో వర్క్‌షాపు, సెమినార్లు, విద్యార్థులకు వ్యాసచరన, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రజలకు అవగాహన కలిగేలా కరపత్రాల పంపిణీ, బ్యానర్లు ఏర్పాటు, సదస్సులు, ర్యాలీలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు తాము నిష్పక్షపాతంగా పనిచేస్తామంటూ ఏసీబీ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐలు రవిబాబు, నాగరాజు, సురేష్‌బాబు, అంజిబాబు, మన్మధరావు, ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం



**రేపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. ఎఐటియుసి 103 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎఫ్‌సిఐ గోదాముల వద్ద ఎఐటియుసి పతాకాన్ని హమాలీ కార్మికుడు రవీంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పి భిక్షాలు, చొక్కాకుల శివశంకర్, సిరంశెట్టి శ్రీనివాసరావు, హమాలీ కార్మికులు రాజమోహన్, వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రహదారి అభివృద్ధికి చర్యలు



**రేపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డులో నిర్మించనున్న డ్రెయినేజి రిటర్నింగ్ వాల్ సిసి రహదారి నిర్మాణానికి ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు హామీ మేరకు రహదారినిర్మాణ పనులు చేసేందుకు పరిశీలిస్తున్నామన్నారు. డ్రెయినేజి రిటర్నింగ్‌వాల్ ఏర్పాటు చేసిన తర్వాత సిసి రహదారి నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్రీకాంత్, కౌన్సిలర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంకు ఫిర్యాదులు



**రేపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం ఏర్పాటుచేసిందని ఆర్‌డిఓ కార్యాలయ ఎఎస్‌ఓ జాన్ పీటర్ అన్నారు. స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల మండల స్థాయి అధికారులతో స్పందన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 ఫిర్యాదులు నమోదయ్యాయని, ఆయా శాఖలకుపంపి పరిష్కరిస్తామన్నారు.

## ఎజెండాలోని అన్ని అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం



**రేపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :** ఎజెండాలోని 39 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు మున్సిపల్‌ఛైర్‌పర్సన్ కట్టా మంగ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసరసమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 39 అంశాలతోపాటు అత్యవసర సమావేశంలోని 10 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు జి ప్రశాంత్, టికెవి గుప్త, కమీషనర్ విజయసారథి, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. గుజరాత్‌లో జరిగిన దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

## టిడ్కో ఇళ్ళలో అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు



**తాడేపల్లి, అక్టోబరు 31, ప్రభాతవార్త :** టిడ్కో ఇళ్ళలో అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగదని ఎమ్మెల్యే ఆర్‌కె అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి వివిధ కారణాలతో టిడ్కో ఇళ్ళ రిజిస్ట్రేషన్ ఆగిపోయిన వారిలో 174 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో నిర్మించిన ఇళ్ళలో వెంటనే గృహ ప్రవేశాలు జరపాలని కోరారు.

## డ్రెయిన్ నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలి



**తాడేపల్లి, అక్టోబరు 31, ప్రభాతవార్త :** డ్రెయిన్ నిర్మాణపనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆర్‌కె అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో సుమారు రూ.60లక్షలతో నిర్మిస్తున్న సిసి డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీపడేదిలేదన్నారు. అధికారులు దగ్గరుండి నిర్మాణ పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కు అందజేత



**నిజాంపట్నం, అక్టోబరు 31, ప్రభాతవార్త :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులకు సంస్థ భీమా సౌకర్యం కల్పిస్తున్నదని వాసవీక్లబ్ మెంబర్‌షిప్ గ్రోత్ ఇన్‌చార్జి కాశేపల్లి గౌరీశంకర్ అన్నారు. వాసవీక్లబ్‌లో సభ్యుడైన అడవులదీవికి చెందిన డిటివిఎస్ సుధాకర్ మృతిచెందటంతో వారి కుటుంబానికి వాసవీ కుటుంబ సురక్ష పథకం ద్వారా రూ.1,08,200ల చెక్కును సోమవారం మృతుని కుమారుడైన డివివిఎస్ పూర్ణ చంద్రరావుకు వాసవీక్లబ్ జోన్ ఛైర్మన్ యెండూరి రత్నప్రియ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్ సభ్యులకు సంస్థ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ప్రెసిడెంట్ మాజేటి విజయకుమార్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ మాజేటి శైలజ, యెండూరి వాసు, కొల్లిపర శ్రీనివాసరావు, దేసు గోవర్ధన్, కొల్లిపర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి



**నిజాంపట్నం, అక్టోబరు 31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని సముద్రంలోకి వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన జరిగింది. నిజాంపట్నం ఎస్ఐ రోశయ్య కథనం ప్రకారం నిజాంపట్నం శివారు గోకర్ణమఠం గ్రామానికి చెందిన మోపిదేవి వెంకటేశ్వరరావు(56) ఈనెల 28న నిజాంపట్నం హార్బర్ నుంచి సముద్రంలోకి వేటకు వెళ్ళాడు. 1429 నెంబరుగల బోటులో తోటి మత్స్యకారులతో కలిసి వేటకు వెళ్ళాడు. వేట చేసే రాత్రి సమయంలో కాలు జారి నీటిలో పడిపోయాడు. విషయం గమనించిన తోటి మత్స్యకారులు వెంటనే వెంకటేశ్వరరావును రక్షించేందుకు ప్రయత్నించారు. నీటిలో పడిన మత్స్యకారుడు వెంకటేశ్వరరావు వలలో చిక్కుకుని ఉండటంతో బయటకు తీశారు. అప్పటికే వెంకటేశ్వరరావు మృతిచెందాడు. ఈ విషయమై శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుడు సుధారాముడుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** సమాజంలోని అసమానతలను తొలగించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రవేశపెట్టారని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా మండలంలోని ఏదో ఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



**పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీకాంత్, ఇతర అధికారులు**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజానీకానికి చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంటరానితనం అమానుషమని, ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సామరస్యభావనతో జీవించవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీలు సంబంధించిన చట్టాలను ఆయా వర్గాలు, ఇతర వర్గాలు కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ మాట్లాడుతూ చదువు ద్వారానే అసమానతలు తొలగిపోతాయన్ని విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలను చదివించాలని సూచించారు. పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. పాఠశాలలను కూడా బలోపేతం చేసి ఉచితంగా పుస్తకాలు, భోజనం, తదితర వసతులను కల్పిస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుంకర కోటయ్య, విఆర్వో రత్నమయి, సర్పంచి కర్రి రమేష్, ఎంపిటీసి చెరుకుపల్లి అశ్వినీకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు



**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని క్వారీ శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. హిందువులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ఈ మాసంలో ఉదయాన్ని చన్నీటి స్నానాలను ఆచరించి దేవాలయాలకు వెళ్ళి స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తే సర్వసుఖాలు కలుగుతాయని, ఎలాంటి బాధలు లేకుండా, పాడిపంటలు పుష్కలంగా పండుతాయని భక్తుల విశ్వాసం. క్వారీ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేకాలంకారాన్ని ఏర్పాటు చేశారు. ఈ అలంకరణను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. దేవాలయం ధర్మకర్త చీమకుర్తి సత్య శ్రీనివాసమూర్తి, హనుమంతరావు పర్యవేక్షణలో ఆలయ అధికారులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి

**- మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ**

**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా పారదర్శకతకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో బియల్వోలు మృతి చెందిన ఓటర్ల జాబితాను, డబుల్ ఎంట్రీ జాబితాను తయారు చేశారని,



**రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ**

వాటిని పరిశీలించాలని రాజకీయ నాయకులను కోరారు. రాజకీయ నాయకులు కూడా మీ పరిధిలో మృతి చెందినవారి పేర్లు జాబితాలో ఉన్నట్లయితే వాటిని తొలగించేందుకు ఆధారాలతో తమకు అందజేయాలన్నారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్నట్లయితే సంబంధిత పక్కా ఆధారాలతో తమకు తెలియజేస్తే తప్పకుండా వాటిని విచారణ చేసి తొలగిస్తామన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఉపయోగం ఉండదన్నారు. సమావేశంలో పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, సిబ్బంది శారద, రాధ, నాయకులు జక్కా శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, టి.లక్ష్మీనారాయణచౌదరి, ఆరేటి రామారావు, గేరా సంజీవ్, పఠాన్ అహ్మద్‌ఖాన్, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు,యరసాని నాగభూషణరావు, మోపర్తి కిరణ్, గోపిశెట్టి వాసు, దేవరకొండ గోపి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

**మాచర్ల క్రైం, అక్టోబరు 31 ప్రభాతవార్త:** లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన రెంటచింతల మండలం పాలువాయి జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం జరిగింది. మండలంలోని కొత్తూరుకు చెందిన వెంకట్రావమ్మ (60) కొన్నేళ్లుగా రెంటచింతల మండలం పశర్లపాడులో యాచన చేస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో పాలువాయి జంక్షన్ వద్ద యాచన చేస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. లారీ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సర్దార్ వల్లబాయి పటేల్ జయంతి



**మాచర్ల, అక్టోబరు 31 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో సోమవారం సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యాన పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, ఎంఈవో వేముల నాగయ్య, హెచ్‌ఎం ఐవి నాగమణి పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి



**మాచర్ల, అక్టోబరు 31 ప్రభాతవార్త:** అగ్రిగోల్ బాధితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కష్టమర్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేత, సీపీఐ పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు డిమాండ్ చేశారు. బాబురావు మాట్లాడుతూ కూలీనాలీ చేసుకొని జీవిస్తున్న ఎందరో జీవితాలను అగ్రిగోల్డ్ నాశనం చేసిందన్నారు. పాదయాత్ర సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటి వరకు 20 శాతం మందికి మాత్రమే న్యాయం జరిగిందన్నారు. మిగతా వారికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నర్రా రంగస్వామి, మాచర్ల పెద మంగయ్య, వెంకటేశ్వర్లు, వెంకటశివరావు, చంద్రయ్య, బాలనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌కు శ్రీవేద విద్యార్థులు ఎంపిక




**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** అండర్-17 బాయ్స్ ఖోఖో ఎపి సీఎం కప్ పోటీలకు జిల్లా స్థాయి జట్టుకు పట్టణంలోని శ్రీ వేద హైస్కూల్ విద్యార్థులు టి.రేవంత్ నందన్, ఎం.వెంకట కార్తీక్ ఎంపికయినట్లు స్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. పొన్నూరు నియోజకవర్గం వెనిగండ్లలో సోమవారం జరిగిన మండలస్థాయి పోటీలలో విద్యార్థులు రాణించి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. త్వరలో జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను, వారి విజయానికి కృషి చేసిన పిఈటి డి.రూకేష్‌ను అభినందించారు.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు స్కౌట్ ఘన నివాళి



**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** మండల పరిధి చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటేల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్**




**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** సంస్థానాలను విలీనం చేసి ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణుగోపాల్ సూచించారు. కళాశాల ఆధ్వర్యంలో సోమవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వల్లభభాయ్ పటేల్ దేశాభివృద్ధికి చేసిన సేవలను పలువురు వివరించారు. తొలుత కళాశాలలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.విజయకుమార్, కళాశాల హెచ్‌ఓడిలు కె.మాణిక్యరావు, యంయన్‌వియల్‌యన్ గుప్తా, జి.ప్రతాప్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఇండియా ఈజ్ ఇందిరా నేడు ఇండియా నీడ్స్ రాహుల్

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**



**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** ఓ వైపు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగిస్తూనే, దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన దక్షత స్వర్గీయ ఇందిరా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలు మండలం, వేజెండ్ల గ్రామంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ధీరత్వంతో దేశాన్ని ప్రపంచపటంలో శక్తివంతమైనదిగా నిలిపి ఉక్కు మహిళగా కీర్తినొందారన్నారు. ఇందిరాగాంధీ నాయకత్వ పటిమ నేటి పాలకులు నుర్చుకోవాలని, పెద్దల పట్ల ఆత్మీయత, బాధితుల పట్ల కరుణ, యువతకు దిశానిర్ధేశం చేస్తున్న కోణంలో రాహుల్‌గాంధీ నేడు దేశ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. దేశానికి రాహుల్ నాయకత్వం ఎంత అవసరమో భారత్ జోడో యాత్రలో లక్షలాది ప్రజలు స్వచ్ఛదంగా పాల్గొంటున్న తీరును చూస్తే అర్ధమవుతుందన్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మండలనేని కోటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేజండ్ల వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షురాలు మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి



**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు ఆరు మాసాల్లో పూర్తి న్యాయం చేస్తామని, కోర్టు విషయం కంపెనీ సంగతి తాను చూసుకొంటానని ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పదే పదే చెప్పారని, ఆ తర్వాత మరిచారని పేర్కొన్నారు. రూ.20వేల లోపు బాధితులకు న్యాయం చేకూర్చినందుకు అభినందనలు తెలియజేసుకొంటూ మిగిలిపోయిన బాధితులందరికీ కూడా సత్వర న్యాయం చేయాలని కోరారు. సత్వర న్యాయం జరగకపోవడంతో ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి వస్తుందని చెప్పారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటి రామారావు,గోగినేని పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ అభివృద్ధికి సభ్యుల కృషి ఎనలేనిది

**- బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు పివిఎస్‌ఎస్‌వి ప్రసాద్**



**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ అభివృద్ధికి సభ్యులు చేస్తున్న కృషి ఎనలేనిదని బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్‌ఎస్‌వి ప్రసాద్ అన్నారు. బ్రాహ్మణమహాసభ కోశాధికారి ఆముదాలపల్లి రామకృష్ణ శేష తల్పసాయి పితామహులు ఆముదాలపల్లి వెంకట సుబ్బారావు కార్తీకమాస సమారాధన నిమిత్తం బ్రాహ్మణ మహాసభకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్తీకమాసంలో దేవుని కైంకర్యాలు సక్రమంగా నిర్వహించి, కార్తీక సమారాధన విజయవంతం చేయాలని, అందుకు తన వంతుగా రూ.35వేలు అందజేశారు. ఈ సందర్భంగా పివిఎస్‌ఎస్‌వి ప్రసాద్ వెంకట సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణమహాసభ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గ్రీవెన్స్‌కు క్యూ కడుతున్న అమర్తలూరు డ్వాక్రా మహిళలు

**అమృతలూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త :** కలెక్టర్ గ్రీవెన్స్‌కు అమర్తలూరు డ్వాక్రా మహిళలు క్యూ కడుతున్నారు. డ్వాక్రా మహిళలు తమ బాధను స్పందన కార్యక్రమంలో వెళ్ళబోసుకున్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల డ్వాక్రా మహిళలు వారి గ్రూపులో జరిగిన ఆర్థిక అవకతవకల విషయమై ఏకంగా కలెక్టర్‌కు చెప్పుకోవటం జరుగుతూ వస్తుంది. సోమవారం కలెక్టర్ స్పందన కార్యక్రమానికి మూల్పూరు గ్రామానికిచెందిన డ్వాక్రా గ్రూపు మహిళలు ఫిర్యాదు చేశామని చెప్పారు. గత కొంతకాలం క్రితం ఇంటూరు గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు మహిళలుసైతం కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. డ్వాక్రా గ్రూపుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారి వైఫల్యం కారణంగానే గ్రూపులలో అనేక అవకతవకలు క్రిందిస్థాయి సిబ్బంది చేస్తున్నారని ఆరోపణలు బాహాటంగానే వినవస్తున్నాయి. ఈ ఆరోపణలకు గ్రూపుసభ్యులు ఏకంగా కలెక్టర్‌గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదుల అవకతవకలు జరిగిన తీరుకు అద్దంపడుతున్నాయి. సమస్య సదరుమండల స్థాయి అదికారిదృష్టికి తీసుకువచ్చినపుడు ఉదాసీన వైఖరి అవలంభిస్తూ దాటవేత విధానాలతో కాలం గడపటంలేదా నామమాత్రపు విచారణచేసి మమ అనిపించటం పరిపాటిగా జరుగుతూ వస్తుంది. సమస్య ఎదురైన బాధితులు వారి సమస్యను తీర్చుకుండానే సదరు అధికారి తనదైన పంథాలో సభ్యుల నుంచి సంతకాలు తీసుకుని ముగించేస్తున్నారు. ఏమి చేయాలో తెలియని సభ్యులువ్యవప్రయాసలకు ఓర్చి జిల్లా అదికారులవద్ద వారి గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు. సంబంధిత మండల స్థాయి అధికారి సిబ్బంది క్షేత్రస్థాయిలో యానిమేటర్లు మాత్రం గ్రూపు సభ్యులను దగా చేసే ప్రక్రియ జరుగుతూనే ఉంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటేనే సభ్యులకు మేలుకలుగుతుంది.

# ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**శావల్యాపురం, అక్టోబర్31, ప్రభాతవార్త:** సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని మండలకేంద్రమైన శావల్యాపురం ఎంపిడివో కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి ఎంపిపి సుహాసిని అనిల్‌కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి సర్ధావ్ వల్లభాయ్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఈపూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపిడివో సీతారామయ్య, తహశీల్ధార్ జాన్ సైదులు, ఎంఈవో సాంబశివరావు, ఈవోపిఆర్డి సుగుణ, ఏపీఎం వాసుబాబు, ఆర్ఐ నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు

**నూజెండ్ల, అక్టోబర్31, ప్రభాతవార్త:** కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని రవ్వారం గ్రామంలోని గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొన స్వామివారికి పత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామివారి తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం వేళ భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# తప్పిపోయిన యువతి



**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** యువతి అదృశ్యమైన సంఘటన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వల్లెపు రమ్య అనే యువతి ఈ నెల అక్టోబర్ 27వ తేదీన ఇంటి నుండి బజారుకు వెళ్లింది. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి సామ్రాజ్యం చుట్టుపక్కల వారిని, బంధువులను విచారించినప్పటికీ రమ్య ఆచూకీ తెలియకపోవడంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు ఎంపిక

**నకరికల్లు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు ఎంపికయ్యారు. వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలియజేశారు. జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పురుషుల, మహిళా జట్ల ఎంపికల కొరకు పోటీలను నిర్వహించామన్నారు. ఈ పోటీలను కారంపూడిలోని జెడ్పీ పాఠశాలలో నిర్వహించారని తెలిపారు. తమ కళాశాలకు చెందిన ఎస్.పూజిత, ఎ.లక్ష్మి, సునీత, ఎం.హర్షిత రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ప్రతిభ చూపడం ద్వారా ఎంపికయ్యారని తెలిపారు. వారిని అధ్యాపకులు, పి.డి.ఆదిబాబు, షకీలా, మహ్మద్‌లు అభినందించారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాల ర్యాలీ




**నకరికల్లు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో సోమవారం సమైక్యత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని సమైక్యత ర్యాలీ నిర్వహించామన్నారు. కుల,మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాలలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతను తెలియజేస్తూ విద్యార్థులతో కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధీర్, మోహన్‌రావు, వెంకటరెడ్డి, సరళాదేవి, వేణుమాధవ్, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సినిమా షూటింగ్



**నకరికల్లు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నూతన చలనచిత్ర షూటింగ్‌ను సంస్థ ఛైర్మన్ అట్లూరి శాంతి కెమెరా స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. హీరో, హీరోయిన్‌లు రఫీ, అపూర్వ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సినిమాలో కార్తీక్‌పవన్ తదితరులు కీలకమైన పాత్రలు పోషించారని డైరెక్టర్ రాము తెలియజేశారు. ఛైర్మన్ అట్లూరి శాంతి మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్ధి సాత్విక్ భవిష్యత్తులో సినిమాలలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# సెంట్రల్ జోన్ పోటీలలో డబల్ సెంచరీ చేసిన రోహిత్



**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టుకు చెందిన గుట్టా రోహిత్ డబల్ సెంచరీ సాధించారు. అంతర్‌జిల్లాల 25 సంవత్సరాలలోపు సెలక్షన్స్ మూడు రోజుల పోటీలలో సోమవారం కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య పోటీ జరిగింది. ప్రకాశం జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి 394 పరుగులు చేసింది. ప్రకాశం జిల్లా జట్టులో రోహిత్ 206 పరుగులతో పాటు క్రాంతి 47 పరుగులు చేశారు. సందీప్ నాలుగు వికెట్లు, హర్షవర్ధన్ మూడు వికెట్లు, సూర్య రెండు వికెట్లు, సాత్విక్ ఒక వికెట్ సాధించారు. పోటీలను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి

**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** నరసరావుపేట జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాగాంధీ గురించి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడారు. జాతీయ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిగా, మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఆమె అందించిన సేవలు దేశం ఎప్పటికీ మరువలేదన్నారు. అదే విధంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశానికి అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్ సుధాకర్‌తో పాటు నాయకులు సుధాకర్, కృష్ణారావు, పూర్ణచంద్రరావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో భగత్‌సింగ్ విద్యార్థి విభాగం సమావేశం



**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో పార్టీ విద్యార్థి విభాగం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మిరియాల సోమశంకర్‌నాగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను పూర్తిగా జనసేన పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ

**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నాయకులు మారుతీవరప్రసాద్, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, శ్రీనివాసరావు, పవన్‌కుమార్‌లు అన్నారు. రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత 20 వేల లోపు బాధితులకు కొంత మేరకు నగదును ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మిగిలిన వారికి కూడా ఇవ్వాలని, పొదుపు చేసుకున్నవారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# త్రికోటేశ్వరస్వామి సేవలో ఎస్పీ విశాల్‌గున్నీ దంపతులు



**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ని ఎస్పీ విశాల్‌గున్నీ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. కార్తీక సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు కోటప్పకొండకు సతీసమేతంగా ఎస్పీ విచ్చేశారు. ఆలయ ఈఓ వేమూరి గోపి, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. సి.ఐ.భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ.బాలనాగిరెడ్డిలు ఎస్పీ దంపతులకు బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎస్పీ విశాల్‌గున్నీ ఆకాంక్షించారు.

# వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేత



**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులు ప్రమీల, శైలజ, హేమాంజలి, సమీరా, సాయిలక్ష్మి, దుర్గ, శివనాగలక్ష్మి, జూబేరియా, మేఘనకృష్ణలు విజేతలుగా నిలవగా బహుమతులు అందజేశారు. అదే విధంగా మహిళా పోలీసుల్లో విజేతలుగా నిలిచిన కీర్తితో పాటు నాగరాజు, షాహిద్‌లకు బహుమతులు అందజేశారు. బహుమతులు సాధించిన వారిని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అభినందించారు. నగదు బహుమతులు అందుకున్న వారిలో అత్యధికంగా మహిళలు ఉండటం సంతోషమన్నారు. మహిళల రక్షణ, భద్రత కొరకు తీసుకుంటున్నటువంటి ప్రభుత్వపరమైన చర్యలను, ఉన్నటువంటి వివిధ అవకాశాలను తెలియజేశారు. మహిళల భద్రత కొరకు పోలీసులు ప్రత్యేక మెళకువలు పాటించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, రామచంద్రరాజు, డిఎస్పీలు సి.హెచ్.విజయభాస్కర్, విజయభాస్కరరెడ్డి, రవిచంద్ర, ఆర్.ఐ.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ర్యాలీ




**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా మల్లమ్మసెంటర్ నుండి పల్నాడు బస్టాండ్ వరకు సమైక్యత ర్యాలీని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 565 సంస్థానాలను ఏకతాటిపైకి ఆయన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఐరన్‌మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఆయనను కీర్తిస్తారని తెలిపారు. 2018లో కేంద్రం వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని ప్రపంచంలోనే అతి పెద్దదిగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్స్, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

# పాలపాడులో రూ.10 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు



**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని పాలపాడు గ్రామంలో రూ.10 కోట్ల నిధులతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గడిచిన మూడేళ్ళ కాలంలో గ్రామ ప్రజలకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంటింటికి వెళ్ళి ఆయా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. రూ.40 లక్షలతో సచివాలయం, రూ.21 లక్షలతో ఆర్‌బికే, రూ.17.50 లక్షలతో విలేజ్ హెల్త్‌క్లీనిక్, రూ.26 లక్షలతో పశు వైద్యశాల నిర్మించామన్నారు. దీనిని గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లో 27 రకాల ఆరోగ్య పరీక్షలు, 67 రకాల మందులను అందించడం జరుగుతుందన్నారు. జనవరి 3 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందిస్తాయన్నారు. గ్రామంలోని ఆర్‌బికే ద్వారా ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూ.3 కోట్ల 20 లక్షలతో రైతులకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. రూ.కోటి 40 లక్షలతో నాడు - నేడు పాఠశాలలను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, సాంబిరెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులపై వారి హయాంలోనే కేసులు

**నరసరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నాయకులు గతం మర్చిపోయారని, మూడేళ్ళ క్రిందట టిడిపి హయాంలో అభివృద్ధి ప్రధాత అని చెప్పే నాయకుని హయాంలోనే కేసులు పెట్టారని, స్టేషన్ స్టేషన్ తిప్పి కొట్టించారన్న సంగతి మర్చిపోయారని వైకాపా నాయకులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వైకాపా నాయకులు నేలటూరి మురళి, కందుల ఎజ్రా, అచ్చి శివకోటి మాట్లాడారు. టిడిపిలో ఉన్న పెయిడ్ ఆర్టిస్టులు ప్రెస్‌మీట్‌లు పెట్టి అబద్ధాలను రోజుకో విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో ఆ పార్టీ వారిపై కేసులు పెడితే ఎన్నో సందర్భాలలో వారిని స్టేషన్‌కు పిలిపించి వేధించిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు టిడిపి హయాంలోనే ఎక్కువ ఉన్నాయని, మూడేళ్ళకే మర్చిపోయారా అన్నారు. అంతగొప్ప అభివృద్ధిని నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు చేస్తే వైకాపాపై పోటీ చేయలేక ఓడిపోతామనే భయంతో సత్తెనపల్లికి ఎందుకు పోవాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. ఒక బిసి నాయకుడు ఎంపిపిగా ఎదిగితే ఎందుకు ఓర్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఏకంగా కార్లు అడ్డం పెట్టుకొని ఎంపిటిసిలను కిడ్నాప్ చేసిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. టిడిపి హయాంలోనే బాంబుల మోతలు మోగి పచ్చని పల్లెసీమలు కక్ష్యలతో, పోలీస్ కేసులతో అట్టుడిక్కాయని, నరసరావుపేట అంటేనే బాంబులు అనే పేరును రాష్ట్ర వ్యాప్తంగా చెప్పుకునేవారని గుర్తు చేశారు. కరోనా సమయంలోనూ ఎందరికో ఆక్సిజన్ సిలెండర్లు, బెడ్లు, నిత్యావసరాలు పంపిణీ చేసిన ఘనత ఎమ్మెల్యే గోపిరెడ్డిదేనన్నారు. తోపుడు బండ్ల వారిని సైతం వదలని సంస్కృతి టిడిపి వారిదని, ఆధారాలు ఉంటే ఎందుకు బయటపెట్టలేదని వైకాపా నేతలు మురళీ, ఎజ్రా, శివకోటిలు అన్నారు.

# రొంపిచర్లలో పర్యటించిన ఎమ్మెల్యేలు కాసు, గోపిరెడ్డి



**రొంపిచర్ల, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలో సోమవారం ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డిలు పర్యటించారు. మండల కేంద్రమైన రొంపిచర్లలోని శివాలయాన్ని వారు సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మాలదారణ స్వాములకు ప్రత్యేక సద్ధిని అందించారు. స్వామివారి కృపతో నరసరావుపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పడాల చక్రారెడ్డి, గెల్లి బ్రహ్మారెడ్డి, పడాల శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే 'బొల్లా'

## -మాజీ ఎమ్మెల్యే జీవి ఆరోపణ



**వినుకొండ, అక్టోబర్31, ప్రభాతవార్త:** దశాబ్ధాల నుంచి వినుకొండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు తీర్చేందుకు టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉండి రూ. 161 కోట్లు నిధులు తెస్తే ప్రస్తుతమున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కక్ష సాధింపుతో ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా కేవలం చెరువు కట్టలు వెడల్పు చేసి ప్రజలను మభ్య పెట్టారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని 30వ వార్డు పరిధిలోని సజయ్‌గాంధీనగర్‌లో చేపట్టిన బాదుడే-బాదుడు క్యాక్రమంలో భాగంగా జీ.వీ మహాపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, 30వ వార్డుకాలనీ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడ్డారు. మహిళలు పూలమాలలు వేసి, గుమ్మడికాయలతో దిష్టి తీసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ప్రతి వీధిలోని ఇంటి తలుపు తట్టి వృద్ధులను, వికలాంగులను, మహిళలను, విద్యార్థులను, యువతను వైకాపా ధౌర్జన్యాలు, భూ దోపడి, దురాగతాలపై చైతన్య పరిచారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నవరత్నాలు పేరుతో ప్రజలను నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. అధికారం ఉందన్న అహంభావంతో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టీడీపీ వర్గీయులపై అన్యాయంగా కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. అర్హులకు పింఛన్లు అందక, పధకాలు అందక పట్టణంలోని వార్డుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. టీడీపీ హయాంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైన్లు వేస్తే వైకాపా పాలనలో కనీసం పూడికలు కూడా తీయడం లేదని విమర్శించారు. సైడు కాల్వల్లో మురుగు నిల్వ ఉండి దోమలు ప్రభలి ప్రజలు రోగాల బారిన పడుతుంతే తన సొంత భూముల విలువలు పెంచుకునేందుకు మున్సిపాలిటి నిధులను అడ్డగోలుగా వాడుతున్నారని బొల్లాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో వచ్చిన నిధులతో పనుల చేస్తూ నేనే నిధులు తెచ్చానని బొల్లా మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షమీమ్, ఆయుబ్‌ఖాన్, వాసిరెడ్డి లింగమూర్తి, లగడపాటి శ్రీనివాసరావు, సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి 103వ ఆవిర్భావ వేడుక



**వినుకొండ, అక్టోబర్31, ప్రభాతవార్త:** ఏఐటిసియూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని శివయ్యస్థూపం సెంటర్ వద్ద సోమవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీను పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక వర్గం సంక్షేమమే ధ్యేయంగా ఏఐటియుసి ఆవిర్భవించిన నాటి మొదలు నేటికి కొనసాగుతుందన్నారు. కార్మికులందరూ ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని అందుకు ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో చిన్నసుభాని, ఆర్. వందనం, ఏ. పవన్‌కుమార్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపూరులో ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు

**ఈపూరు, అక్టోబర్31, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరులో ఏఐటియుసి 103 ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సత్యానందంలు ఏఐటియూసి పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అలుపెరుగక పోరాడుతుందన్నారు. కార్మిక వర్గానికి ఉద్యమ ఓనమాలు నేర్పిన చరిత్ర ఏఐటియుసిదన్నారు. కార్యక్రమంలో సూరే అప్పారావు, సైదులు, కార్మికులు పాల్గొన్నారు.

# 'అగ్రిగోల్డ్' బాధితులకు న్యాయం చేయాలి



**ఈపూరు, అక్టోబర్31, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారినా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగట్లేదని బాధితులకు వెంటనే చెల్లింపులు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సత్యానందం ఆధ్వర్యంలో మండల తహశీల్ధార్ విజయజ్యోతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి స్థాయి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన



**నూజెండ్ల, అక్టోబర్31, ప్రభాతవార్త:** వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని వినుకొండ సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.వి సుబ్బారావు అన్నారు. ములకలూరు గ్రామంలో జ్వరాలు ఉన్నాయన్న సమాచారం మేరకు పిడిపివర్క్ గ్రామ సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు అధ్యక్షతన సోమవారం చేపట్టిన కార్యక్రమంలో ఆయన గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలుపై అవగాహన కల్పించారు. తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి ఇంటి ఆవరణలో ఉన్న తొట్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో నిల్వ ఉన్న నీళ్ళల్లో లార్వాను గుర్తించి తొలగించి స్టాక్ సొల్యూషన్‌ను పిచికారి చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, బి.వి రావు, హెల్త్ అసిస్టెంట్ కంచర్ల వెంకట్రావు, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు నిషేధం

**వినుకొండ, అక్టోబర్31, ప్రభాతవార్త:** నేటి నుంచి మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ, బ్యానర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిషేధించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనా ద్వారా తెలియజేశారు. నిబంధనలు అతిక్రమించి వాడినట్లయితే జరిమానాతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపారులు గుడ్డ లేదా కాటన్ బ్యానర్ మెటీరియల్ వినియోగించాలని చెప్పారు.

# క్రీడల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ



**వినుకొండ, అక్టోబర్31, ప్రభాతవార్త:** స్థానిక లయోలా ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో పట్టణానికి చెందిన గీతమ్స్ విద్యార్థులు డి. ప్రమోద్, కె. మణికంఠ, పి. చాంద్‌వలి, వి. మణికంఠ, కె. అర్జున్‌నాయక్‌లు ఖో.ఖో అండర్-17, అండర్-14 విభాగాల్లో ప్రతిభ కనబర్చి నియోజకవర్గ టీంకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. అదే విధంగా 100, 400, 600 మీటర్ల పరుగుపందెంలోను, షటిల్, షాట్‌ఫుట్ విభాగంలోనూ సత్తా చాటి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# దోమలగుండం, షోలాయపాలెం గ్రామాల్లో 'గడప-గడపకు మన ప్రభుత్వం'



**బొల్లావల్లి, అక్టోబర్31, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దోమలగుండం, షోలాయపాలెం తండా గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పర్యటించారు. వైకాపా పాలన గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేశారు. గత ప్రభుత్వాల కంటే తమ వైకాపా ప్రభుత్వం ఎంతో మెరుగైన పాలన అందిస్తుందని చెప్పారు. నవరత్నాలు ద్వారా అదించిన లబ్ధి వివరాలను తెలియచెప్పారు. వైకాపాకు మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల మైలురాయిని దాటిన బెంగళూరు - నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రస్థానం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు దేశంలోనే విశిష్ట స్థానం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ జిల్లాల మీదుగా దేశ రాజధాని ఢిల్లీకి, రాష్ట్ర రాజధానుల నుంచి నిత్యం వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రస్థానం ప్రారంభమై మూడు దశాబ్దాలు విజయవంతంగా గడిచింది. కేంద్ర రైల్వే శాఖామంత్రి దివంగత సికె జాఫర్‌షరీఫ్, 1992-93 రైల్వే వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి దేశ రాజధాని ఢిల్లీకి రాకపోకలు సాగించే కేంద్ర, రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, బ్యూరోక్రాట్‌లు, వాణిజ్య, వ్యాపార వర్గాల ఉపయోగార్థం బెంగుళూరు-సికింద్రాబాద్-హజరత్ నిజామొద్దీన్ (న్యూఢిల్లీ)ల మధ్య రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు రైల్వే శాఖ తొలి రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను హౌరా-న్యూఢిల్లీల మధ్య 1969 మార్చి 1న ప్రారంభించి, క్రమేనా ముంబై సెంట్రల్-న్యూఢిల్లీ తదితర రాష్ట్రాలకు విస్తరించారు. దేశంలోనే అత్యంత వేగంగా తిరిగే రైలుగా ఖ్యాతి గడించిన రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు దక్షిణాది ప్రాంతాలను కలుపుతూ దేశ రాజధానికి అనుసంధానం చేయడం ద్వారా ఆయా కేటగిరిల, విభాగాల సంబంధిత వర్గాలకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని 1992 నవంబర్ 01న బెంగుళూరు నుంచి సికింద్రాబాద్ మీదుగా హజరత్ నిజాముద్దీన్ల మధ్య తిరిగే నెంబర్ 2429/30 రాజధాని వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బెంగుళూరులో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో నాటి రైల్వే మంత్రి జాఫర్ షరీఫ్ ప్రారంభించారు. ప్రారంభంలో 90 కిలోమీటర్ల వేగంతో తిరిగిన రాజధానిఎక్స్‌ప్రెస్ , ప్రస్తుతం 130 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతోంది. ఈ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాల క్రమేనా బై వీక్లీ, ట్రై వీక్లీ, వారికి 4 సార్లు, నడిపించి ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రస్తుతం కొత్త నెంబర్ 22691/92తో డైలీ ఎక్స్‌ప్రెస్ రైలుగా రైల్వే శాఖ నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. 2,366 కిలోమీటర్ల ఈ మార్గాన్ని కేవలం 33 గంటల 55 నిమిషాల్లో గమ్యస్థానం చేరుకుంటుంది.

1992 నవంబర్ 01న తొలి రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను రాయలసీమలోని ధర్మవరం-గుంతకల్లు మధ్య విధులు నిర్వర్తించిన క్రూ సిబ్బందిగా సిడి జయరావు, నిత్యానందన్‌లు నడుపగా, గార్డుగా ఎస్.రామనాయక్ విధులు నిర్వర్తించారు. అలాగే గుంతకల్లు-సికింద్రాబాద్ మధ్య పిఎంఆర్‌రామణ్ణకుట్టి, భక్తావత్సలంలు రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడిపిన తొలి డ్రైవర్లుగాను, గార్డుగా కె.ఈశ్వరయ్యలు రైల్వే రికార్డు పుటల్లోకి ఎక్కారు. ఏదిఏమైనా రాయలసీమలో అత్యంత వేగంగా తిరిగే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు పట్టాలిఎక్కి నేటికీ మూడు దశాబ్దాల మైలురాయిని దాటింది.

## జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో



# పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణల తీరుతెన్నులు ఏమాత్రం బాగాలేవని, సిబ్బంది కౌన్సిలర్ల మాటను ఖాతరచెయ్యకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార వైఎస్‌ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన లారీని ఉపయోగించటం లేదని, జనావాసాల వద్ద చెత్త డస్ట్‌బిన్స్‌ను తొలగించాలని సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా లక్ష్యపెట్టటం లేదని మండి పడ్డారు. ప్రతిపక్ష సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్ కూడా పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై విమర్శలుచేశారు. చెత్తపన్నును ప్రజల నుండి ఈప్రభుత్వం వసూలుచేస్తుందంటూ విచారం వ్యక్తంచేశారు. చైర్మన్ రాఘవేంద్ర ఆదేశంతో కమిషనర్ రాం భూపాలరెడ్డి వివరణ ఇచ్చారు. 2014 నుండి చెత్త, పారిశుద్ధ్య నిర్వహణలపై కార్యాచరణ మొదలైందని, 2017లో తడిచెత్త, పొడిచెత్త, హానికరమైన పదార్థాలకు సంబంధించి మూడు విభాగాలుగా ప్రజల నుండి చెత్తను సేకరించే విధానం ప్రారంభమైందని అన్నారు. అయితే నేషనల్ ట్రిబ్యూనల్‌లో హైకోర్టు విశ్రాంత జడ్జిద్వారా విచారణ చేపట్టారని, కంపోస్టు ఎరువు పథకం అమలులో చెత్తను మూడు విధాలుగా ప్రతి ఇంటి నుండి సేకరించే కార్యక్రమం మొదలు పెట్టారన్నారు. ఇది కొనసాగటంలో అవాంతరాలు వచ్చాయని, పట్టణంలో శానిటేషన్ నిర్వహణకు సంబంధించిన వాహనం మరమ్మతులకు పంపటం జరిగిందన్నారు. ఇక చెత్తపన్ను రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న అంశమని జగ్గయ్యపేటకే పరిమితమైనది కాదన్నారు. ప్రతిపక్ష సభ్యుడు వెంకట్ మాట్లాడుతూ ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ వైఫల్యం ఎవరిది అంటూ ప్రశ్నించారు. మూడు నెలలుగా ఈసమస్యపై అడుగుతుంటే ఒకేరకమైన సమాధానం ఇస్తున్నారంటూ నిగ్గదీశారు. మరోక ప్రతిపక్ష సభ్యురాలు కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ వాహనం పూర్తిగా పాడైపోయేవరకు ఎందుకు నిరీక్షించారని ప్రశ్నించారు. వీధుల్లో కేవలం సున్నం మాత్రమే చల్లుతున్నారని, బ్లీచింగ్ ఎందుకు వాడటంలేదు, ఎక్కడ వాడుతున్నారంటూ ప్రశ్నించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె దుర్గాప్రసాదు సమాధానమిస్తూ బ్లీచింగ్ అయిపోవటం వలన కౌన్సిల్ ఆమోదం పొంది తిరిగి ఏర్పాటుచేసుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. 31వ వార్డు గింజుపల్లి వెంకట్రావు మాట్లాడుతూ మూడు నెలలుగా మంచినీటి పంపుల్లో నీరు రావటం లేదని, ఫిర్యాదుచేసినా సిబ్బందిలో నిర్లక్ష్యం కన్పిస్తుందని ఆరోపించారు. ఈవిషయాలు తిగిరి మాట్లాడుదామని చైర్మన్ సూచించగా ప్రతిపక్ష సభ్యులు సైదేశ్వరరావు, వెంకట్ సదరు సభ్యుడిని సమస్య గురించి మాట్లాడనివ్వండంటూ చైర్మన్‌ను అడిగారు. దీంతో వైస్‌చైర్మన్ ప్రభాకరరావు మీ విషయాలు మీరు మాట్లాడండి అంటూ సమాధానం ఇవ్వగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితుల్లో చైర్మన్ రాఘవేంద్ర కలుగుజేసుకుని అందరూ కూర్చోవాలని సూచించారు. అయినా వాగ్వాదాలు కొనసాగుతుండటంతో వారించినా వినకపోతే సస్పెండ్ చెయ్యాల్సి వస్తుందని హెచ్చరించారు.

# వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాల్సిందే

### - రైతులకు అనుకూలమైన విధానాలు ఈ ప్రభుత్వంలో లేవు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శిరామకృష్ణ




**అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అధిక వర్షాలకు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోతే రెవెన్యూ అధికారులు వేలల్లో చూపిస్తున్నారని సర్వే నివేదికలు తప్పుల తడకగా మారాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏపి రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుదేలైన పంటలను ఈ నెల 27 నుంచి 3 రోజులపాటు సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనష్టపోయిన రైతులకు వెంటనేపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ, రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ నేత రామకృష్ణ, ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌తోపాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అకాల వర్షాలు పంటలను పూర్తిగా దెబ్బతీశాయని వాటితోపాటు పలు చోట్ల ఇళ్లు కూలిపోయి ఆస్తులు సైతం నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితులు దాపురించిజిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని వందల కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. అయితే కేవలం 9 వేల 8 వందల ఎకరాలు మాత్రమే పంటలు దెబ్బతిని 16.50 కోట్లు నష్టం జరిగిందని రెవెన్యూశాఖ అధికారులు అంచనాలు తప్పుల తడకలుగా ఉన్నాయని అధికారులు బుద్దిలేకుండా వ్యవహరిస్తున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. లక్షల్లో రైతులు పంటలు నష్టపోయిన విషయం ప్రత్యేక్షంగా కనపడుతోందని సిపిఐ శ్రేణులు నష్ట పోయిన ప్రాంతాల్లో పర్యటించి బాధిత రైతుల ద్వారా పూర్తి సమాచారాం సేకరించారన్నారు. వెంటనే వాణిజ్య పంటలు నస్‌పటోయిన రైతులకు ఎకరాకు 25వేలు, పండ్లతోటలకు ఎకరాకు 50వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నగరంలోనిమ ఉంపు ప్రాంతాల్లో బాధతుల కుటుంబానికి 10వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, ఇళ్లు కాలిన వారికి పూర్తి స్థాయిలో న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా అనంత జిల్లా అధిక వర్షాలు వ్యసాయ పంటలను అతలాకుతలం చేశాయని తద్వారా రైతులు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలకు రైతాంగం పచ్చి కరువును ఎదుర్కొంటోందని ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఇతర రైతు సంఘాల మమేకంతో ప్రభుత్వానికి బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆయా నియోజకవర్గాల కార్యదర్శిలు, అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా వ్యాప్తంగా వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తసంద్రమైన ఇంద్రకీలాద్రి

## కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్తీకమాస మొదటి సోమవారం సందర్భంగా శివభక్తులతో పోటెత్తింది. విజయవాడలోని శైవ క్షేత్రాలన్నీ భక్తకోటితో క్రిక్కిరిసింది. ఉదయం నుండి దుర్గమ్మ పాదాల చెంత కృష్ణానదిలో కార్తీక స్నానమాచరించి వివిధ శైవ దేవాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. శైవాలయాలో నమక, చమకం, అంగన్యాస, కరన్యాస మహామంత్ర పఠనంతో క్షీరాలతో, కొబ్బరి నీటితో, చక్కెర, అరటి, డ్రై ఫ్రూట్స్‌యైన ఖర్జూర, కిస్‌మిస్, జీడిపప్పు, బాదంపప్పు తదితరాలతో పంచామృతాభిషేకం, మహా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు వేద పండితులు నిర్వహించారు. పితృదేవతలకు దారిచూపడానికి ప్రతీకగా కార్తీకమాసం సాయం దీపాలను వెలిగించారు. పంచారామాలు, అలాగే ఇంద్రకీలాద్రిపై కార్తీక మాసం సందర్భంగా నిత్యం స్వామి అమ్మవార్లను ఊయలలో ఉంచి అర్చకులు ఊంజలసేవ చేస్తుండగా, భక్తులు స్వామి అమ్మవార్ల చుట్టూ వున్న సహస్ర దీపాలను వెలిగించారు. నిత్యం సహస్ర లింగాలను అర్చక స్వాములు తయారు చేసి, లింగాకారములో అలంకరించి సహస్ర లింగార్చన పూజలు, నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవలు నిర్వహించడమైనది. కార్తీకమాసంలో నిత్యము నిర్వహించే ఈ ప్రత్యేక పూజలను కార్తీక మాసాంతము వరకు నిర్వహిస్తారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

**- నిత్యన్నదాన పథక విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు విరాళముగా విజయవాడ, లబ్బీపేటకు చెందిన ఎం.అలేఖ్య పేరు మీద వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లు,కానూరుకు చెందిన ఎ.పూర్ణచంద్ మరియు కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లు విరాళమును ఆలయ అధికారులకు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం, తదుపరి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# పవన్ కళ్యాణ్‌వి వీకెండ్ పాలిటిక్స్

### - టిడిపి, జనసేనలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

### - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో:** జనసేన అధినేతపవన్‌కళ్యాణ్ వీకెండ్ పాలిటిక్స్ చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రజల సమస్యలు వినడానికి అంటూ ఆయన నిర్వహిస్తున్న జనవాణిలో కేవలం తన వాణి మాత్రమే వినిపిస్తూ.. ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై విమర్శలు చేయడమే నపిగా పెట్టుకున్నారని తెలిపారు. సోమవారం నగరంలోని 17వ డివిజన్‌లో కార్పొరేట్ నాగవినుతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఓ వైపు సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూనే మరోవైపు స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కులం, మతం, వర్గం, రాజకీయ పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. గడిచిన మూడేళ్లలో ఏకంగా లక్షా 72 వేల కోట్లను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమా చేసినట్లు తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా పథకాలు అందడం లేదా..? స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా..? అని తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం చేపడుతున్నామన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి సచివాలయానికి 20లక్షలు చొప్పున కేటాయించారని, నియోజకవర్గంలో రూ.17 కోట్లతోపాటు జనరల్ ఫండ్స్‌ను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. సీఎం జగన్‌కు వస్తున్న జనాధరణ చూసి ఓర్వలేక అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమిచేయని చంద్రబాబు ఇప్పుడు కుట్రలు చేస్తున్నారని మండి పద్దారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, వైఎస్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ విధానం

### వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి

### జగ్గయ్యపేటలో వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవర్గ ప్రమాణస్వీకారం - స్విమ్మింగ్‌పూల్ ప్రారంభం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తున్నాయని, రైతు సంక్షేమమే ప్రభుత్వ విధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన కార్యక్రమాల్లో వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, ఏపి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు. రూ.14 కోట్లతో చేపడుతున్న జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనచేసి రూ.35 లక్షలు వ్యయంచేసి ఆధునీకరించిన స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి చైర్మన్‌గా ముత్తినేని విజయశేఖర్, ఉపాధ్యక్షునిగా మానేపల్లి బ్రహ్మం, 12 మంది డైరెక్టర్లతో యార్డు ఆవరణలో అంగరంగ వైభవంగా ప్రమాణస్వీకారోత్సం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు జగన్మోహనరెడ్డి పరిపాలనను బాగుందని అంటుంటే గిట్టనివారు, ప్రతిపక్షాలు అర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభానుకు మంత్రిగా సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానన్నారు. రాబోవు ఎన్నికల్లో ఉదయభానును గెలిపించాలని కోరారు. శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ రెచ్చగొడితే ఓట్లు పడతాయని ప్రతిపక్షాల వారు అనుకోవటం వారి మూర్ఖత్వమన్నారు. చంద్రబాబుకు ఉనికి కోసం ఆరాటమే కాని ప్రజల కోసం పోరాటం లేదని ఎద్దేవా చేశారు. ఒకడు తొడకొడుతున్నాడు, ఒకడు మీసం తిప్పుతున్నాడు, మరొకడు చెప్పు చూపిసూత ఏమేమో మాట్లాడుతున్నాడు వీరెంతగా గింజుకున్నా వచ్చేది వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వమేనన్నారు. జగ్గయ్యపేటలో కూడా ఉదయభాను గెలుపు తధ్యమన్నారు.



జగ్గయ్యపేటలో స్విమ్మింగ్‌పూల్ ప్రారంభించి స్విమ్మర్లతో మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

యువత కూడా రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. జగ్గయ్యపేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను పేర్కొన్నారు. కాగా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ వైస్-చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, డ్రీమర్స్-కృష్ణా స్విమ్మర్లు పాల్గొన్నారు. తొలుత చిల్లకల్లు వద్ద అతిథులకు ఉదయభాను ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి వేదిక వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు.



జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగారైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్‌ఎం రమణారెడ్డి

# దేశ ఐక్యతకు పునరంకితమవుదాం

### రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా రైల్వే సిబ్బంది ప్రతిజ్ఞ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత, సమగ్రతలను పటిష్టపరిచే క్రమంలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలసిన అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజన్‌రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. దేశ తొలి ఉప ప్రధాని, కేంద్ర హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి వేడుకల్లో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో ఆడంబరంగా, నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఎం రమణారెడ్డి, రైల్వే సిబ్బందిచే..ి దేశ ఐక్యతకై జాతీయ సమైక్యత, సమగ్రతలను అవరోధపరిచే,కుల తత్వం, మతతత్వం, ప్రాంతీయవాదం, భాషోన్మాదం, వంటి వైఫల్యాలను విడనాడి, దేశ సార్వభౌమత్వానికి సోదరా భావంతో కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలోఅదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, మురళీ కృష్ణ, ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధికారులు జయశంకర్‌చౌహాన్, ప్రదీప్‌బాబు, ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, సెల్వకుమార్, కిశోర్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, గంగారాజు, మల్లికార్జున, పుష్పరాజ్, మంగాచార్యులు, తులసిరాం, రామస్వామి, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదనరావు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# బిజెపి నేతల్లారా.. నోరు అదుపులో పెట్టుకోండి

- కమ్యూనిస్టులను విమర్శించే నైతికహక్కు మీకు లేదు
- మునుగోడులో టీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** భారతీయ జనాతా పార్టీ(బీజేపీ) నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయ కులకు లేదన్నారు. కమ్యూనిస్టులు టీఆర్‌ఎస్‌కు మద్దతు నప్రకటించడాన్ని బీజేపీ నాయకులు భరించలేపోతున్నారని.. టీఆర్‌ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తారని వారికి అర్థం అయిందని.. అందుకే కమ్యూనిస్టులపై నోటికొచ్చినట్టు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. టీఆర్‌ఎస్‌కు కమ్యూ నిస్టులు అమ్ముడుపోయారని విమరిస్తున్నారని.. నిజాయితీగా ఉండే కమ్యూనిస్టుల గురించి బీజేపీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్యతో కలిసి తమ్మినేని వీరభద్రం మీడియాతో మాట్లాడారు. అమ్ముడుపోయే చరిత్ర కమ్యూనిస్టులకు లేదని తమ్మినేని స్పష్టం చేశారు. రూ. 22 వేల కోట్ల కాంట్రాక్ట్ రాలేదని.. కేవలం రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టే వచ్చిందని బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెప్తున్నారని అన్నారు. ఇలాంటి అమ్ముడుపోయిన వారు పవిత్రమైన కమ్యూనిస్టులపై అంభాండాలు వేయడం సిగ్గు చేటన్నారు. బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని తమ్మినేని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పాగా వేయాలన్న కుట్రలో భాగంగానే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందన్నారు. కాంగ్రెస్‌ను బలహీనం చేసి.. రాబోయే సాధారణ ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అని నిరూపించేందుకు ఈ ఉప ఎన్నికలొచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చే కుట్రతోనే టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం సాగిందని తమ్మినేని విమర్శించారు. బీజేపీ నాయకులకు తెలియకుండానే కేంద్ర నాయకులు స్వామిజీలను పంపించిందన్నారు. దేశంలోని 7, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చి కుట్రలు చేసి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలను లొంగదీసుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి.. ఈడీ, సీబీఐని ప్రయోగిస్తున్నదని తమ్మినేని చెప్పారు. గత నెల 20న మునుగోడు సభలో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి నెల రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే నలుగురు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూశారని తమ్మినేని విమర్శించారు.

